# Sakshi

## 20లోగా పోస్టుల సమాచారం పంపాలి

### ప్రభుత్వ శాఖలకు ఏపీపీఎస్సీ లేఖ

**సాక్షి, హైదరాబాద్:** ప్రభుత్వ శాఖల నుంచి పోస్టుల సమాచారం లేకపోవడంతో ఏపీపీఎస్సీ ద్వారా వెలువడాల్సిన వివిధ నోటిఫికేషన్లు ఎక్కడివక్కడ నిలిచిపోయాయి. నోటిఫికేషన్ల విడుదలకు వీలుగా ఏపీపీఎస్సీ ఏర్పాట్లు చేసుకున్నా ఆయా ఖాళీ పోస్టులకు సంబంధించి రోస్టర్ తదితర వివరాలు లేకపోవడంతో నోటిఫికేషన్లు విడుదల కావడం లేదు. ఖాళీల వారీగా రోస్టర్, జోనల్ వివరాలు పంపాలని పలుమార్లు ఏపీపీఎస్సీ లేఖలు రాసినా ప్రభుత్వ శాఖల నుంచి స్పందన లేదు. దీంతో ఈనెల 20లోగా సమాచారాన్ని పంపాలని ఏపీపీఎస్సీ మరోమారు ప్రభుత్వానికి లేఖ రాసింది. ఆలోగా సమాచారం అందకుంటే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని కలసి ఫిర్యాదు చేయాలని ఏపీపీఎస్సీ చైర్మన్ ప్రొఫెసర్ ఉదయభాస్కర్ భావిస్తున్నారు.